
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 28 జులై 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





నాణ్యత ప్రమాణాలు పాటించాలి



ప్రజాశక్తి-పొదలకూరు : ఉపాధిహామీ పథకం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు విధిగా పాటించాలని ఉపాధి హామీ పథకం క్వాలిటీ కంట్రోల్ ఇఇ వేణుగోపాల్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెల్లూరు క్లస్టర్ పరిధిలోని ఏడు మండలాల ఏపిఒలు, ఇసిలు, సాంకేతిక సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసేటప్పుడు ఏ డిపార్ట్మెంట్ కి సంబంధించిన పనులు చేస్తున్నామో ముందుగానే గుర్తించి, ఆ శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అలాగే నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎపిడి శ్రీహరి, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి కిషోర్ బాబు,, ఆయా మండలాల ఏపీవోలు, స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారి ఏపీఓ మధుసూదన్ ఉన్నారు.

రొట్టెల పండుగ నిర్వహణకు

ముమ్మరంగా ఏర్పాట్లు

బారాషహీద్ దర్గా ముస్తాబు



బారాషహీద్ దర్గా వద్ద ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

ఖ్యాతిగాంచిన రొట్టెల పండుగకు నగరంలోని బారాషహీద్ దర్గా ముస్తాబయింది. ఈనెల 29 నుంచి పండుగ లాంఛనంగా ప్రారంభం కానుంది. పలు దుకాణాల ఏర్పాటు తోపాటు భక్తుల రాకతో దర్గా పరిసర ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. సరికొత్త రంగులతో దర్గా కట్టడాలు నూతన శోభను సంతరించు కున్నాయి. అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లను చకచకా పూర్తి చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వర్ణాల చెరువు ఘాట్ వద్ద బారికేడ్లతో పటిష్ట ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో జల్లు స్నానాలను కూడా షవర్ల ద్వారా ఏర్పాటు చేశారు. రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ప్రవేశ మార్గాలను, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. మరుగు దొడ్లకు ఇబ్బందులు పడకుండా శాశ్వతంగా ఉన్న మరుగు దొడ్ల తోపాటు తాత్కా లికంగా పలు ప్రాంతాల్లో మరుగు దొడ్లను ఏర్పాటు చేశారు. వర్షం వస్తే భక్తులకు ఇబ్బందులు లేకుండా భారీ టెంట్లను ఏర్పాటు చేశారు. భక్తులు దరికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు దర్గా ప్రాంతాల్లో మంచినీటి కొళాయిలను నిర్మించారు. విద్యుత్ సౌకర్యం ఇబ్బంది లేకుండా జనరేటర్లను అందుబాటులో ఉంచారు. దేశ నలుమూలల నుంచి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలను కలెక్టర్ ఎం హరి నారా యణన్, ఎస్పి డాక్టర్ కె. తిరుమలేశ్వర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు దాదాపుగా పూర్తి చేసింది.

హింసను ప్రేరేపించే శక్తులను ఎదుర్కొందాం..

మణిపూర్ మారణకాండను వ్యతిరేకిస్తూ నిరసన



నిరసన తెలుపుతున్న దృశ్యం

ప్రజాశక్తి-కందుకూరు

మణిపూర్ హింసను ప్రేరేపిస్తున్న శక్తులను ఎదురిద్దాం.. అని నినదిస్తూ ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం కందుకూరులోని అంబేద్కర్ విగ్రహం కూడలిలో నిరసన కార్యక్రమం జరిగింది. మణిపూర్‌లో సంఘపరివార్ ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆధిపత్య వర్గం బలహీనులు మీద చేస్తున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. నడిరోడ్డుపై మహిళలను వివస్త్రను చేసి ఊరేగించిన ఉన్మాదులను ఉరి తీయాలని కోరారు. సుప్రీంకోర్టు జడ్జి చేత మణిపూర్ లో జరిగిన అల్లర్లు దౌర్జన్యం పై విచారణ విచారణ చేయించాలని కోరారు. కళ్ళగుంట మోహనరావు, పాలేటికోటేశ్వరరావు, బి. వెంకటేశ్వర్లు ,గాండ్ల హరిప్రసాద్, ముప్పవరపు కిషోర్, దార్ల నరశింహం, దమ్మాల నాగేశ్వర రావు, కత్తి ఐజాక్, మున్నంగి రమేష్ ,బెజవాడ కొండయ్య ,సంఘా. మహేంద్ర, చలంచర్ల పెద్ద బ్రహ్మయ్య, గడ్డం.వెంకట్రావు, కొప్పుల ధనుంజయ్, గేరామనోహర్, చొప్పరకొండలరావు పి.కోటయ్య ,డి.మాధవరావు ,దాసరి మల్లిఖార్జున, చనమాల కోటేశ్వరరావు, బాలయ్య సూర్యనారాయణ, పోటకరి.మాలకొండయ్య పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రాష్ట్ర సదస్సును జయప్రదం చేద్దాం..

ప్రజాశక్తి-నెల్లూరు :రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, రైతు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న విజయవాడ, పిజి సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్న కర్షక, కార్మిక రాష్ట్ర సదస్సుకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో కర్షక, కార్మికులు హాజరై విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు నిచ్చింది. గురువారం నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సంబంధించి మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం 2022లో ప్రవేశపెట్టిన విద్యుత్తు చట్టాన్ని రద్దు చేయాలని, పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని, ఢిల్లీలో నల్ల చట్టాలను రద్దు చేయాలంటూ పోరాటం చేసే సమయంలో మృతి చెందిన రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందజేయాలన్నారు. సదస్సుకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాయకులు పి.శ్రీరాములు, మూలె వెంగయ్య, షాన్‌వాజ్, సునీత, కోటిరెడ్డి, టి.గోపాల్, గుర్నాదం ఉన్నారు.

విజిటింగ్ వేళలు రద్దు

నెల్లూరు :రొట్టెల పెండుగ నేపథ్యంలో ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం విలేకర్లు, పౌరుల విజిటింగ్ వేళలను రద్దు చేస్తున్నట్లు కమిషనర్ వికాస్ మర్మత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3.45 నుంచి 4.30 వరకు విలేకరులు, 4.30 నుంచి 6 గంటల వరకు సాధారణ ప్రజలకోసం నిర్ధేశించి సందర్శన వేళలుగా నిర్ణయించారు. రొట్టెల పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని విజిటింగ్ వేళలు రద్దు చేశామని ఇతర సందర్శకులు సూచనను గమనించుకోవాలని కమిషనర్ తెలిపారు.

జిల్లాలో నేరాలు తగ్గుముఖం

డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న డిజిపి

ప్రజాశక్తి-నెల్లూరు

గడిచిన 3 ఏళ్లతో పోల్చుకుంటే జిల్లాలో నేరాలు గణణీయంగా తగ్గాయని, శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని జిల్లా పోలీసులను డిజిపి కె.వి .రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రశంచిస్తూ కితాబిచ్చారు. గురువారం నగరానికి వచ్చిన ఆయన ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాలులో నేరసమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎస్పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి , జిల్లా పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నేర సమీక్ష అనంతరం డిజిపి మీడియాతో మాట్లాడారు. జిల్లా భౌగోళిక స్థితిగతులు, పోలీసు స్టేషన్లు, అధికారుల వివరాలు, శాంతి భద్రతలు, పెండింగ్ కేసుల వివరాలు,సిబ్బంది సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలను వివరించారు. ఈ సమీక్షలో జిల్లాలో గత మూడు సంవత్సరాల కాలంలో క్రైం రేటును పరిశీలించామన్నారు. తన పరిశీలనలో గడిచిన ఆరు నెలల కాలంలో జిల్లాలో క్రైం రేటు గణణీయంగా తగ్గిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలో శాంతి భద్రతలు అదుపు చేసేందుకు, నేరాలు, ఘోరాలను అదుపు చేసేందుకు పోలీసు సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో బాడీలీ అఫెన్స్, హత్య, వరకట్న వేదింపుల వల్ల సంభవించే మరణాలు, హత్యాయత్నాలకు సంబంధించిన కేసులు దాదాపుగా 30 శాతం తగ్గాయన్నారు. పోలీసులు ఇదే పనితీరు కనబరచాలని సూచించారు.

'జగనన్న విదేశీ విద్య' నిధులు జమ



ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్న విదేశీ విద్య పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు జిల్లా నుంచి 19 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, వీరికి ఈ విడతలో రూ. 2.67 కోట్ల మేర లబ్ధి చేకూర నుందని కలెక్టర్ ఎం.హరినారాయణ పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగనన్న విదేశీ విద్య నిధులను విడుదల చేయగా, నగరంలోని కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి వర్చువల్ గా జెడ్‌పి చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంఎల్‌సిలు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బల్లి కల్యాణ్ చక్రవర్తి, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతి, జిల్లా అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా పథకం వల్ల జిల్లా నుంచి ఎంతోమంది ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ విద్యార్థులకు విదేశాల్లో విద్యనభ్యసించే అవకాశం కలగడం ఒక వరం లాంటిదన్నారు. మంచి ప్రతిభతో విదేశాల్లోని టాప్ యూనివర్సిటీల్లో సీటు పొందిన పేద విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు విమాన, వీసా ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఇంకా ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు రమేష్, వెంకటయ్య, నిర్మలాదేవి, మందా రాణి ఉన్నారు.

ఉద్యోగాలకు 58 మంది ఎంపిక



ప్రజాశక్తి-కందుకూరు : బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో గురువారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళలో టెక్ మహేంద్ర, టాటా గ్రూప్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. అభ్యర్థులకు టెస్ట్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలు నిర్వహించి మొత్తం 58 మందిని ఎంపిక చేశారు. వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు నియామక పత్రాలు అందించినట్లు చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. ఇటువంటి జాబ్ మేళా కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగిస్తామని కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు డైరెక్టర్ బాల భాస్కర్ రావు గారు, బెజవాడ నరేందర్ బాబు గారు, ఇంటర్వ్యూ కోఆర్డినేటర్ అజీజ్ గారు, ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

బిసి సదస్సుకు తరలిన నాయకులు



ప్రజాశక్తి-కందుకూరు : నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం ఒంగోలులో నిర్వహించిన జయహో బిసి సదస్సుకు కందుకూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో బిసి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 15 బస్సులు, ఇతర వాహనాల్లో సుమారు 700 మంది బిసి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్ద నాగేశ్వరరావు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రాష్ట్ర బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తన్నీరు ఏడుకొండలు ఉన్నారు.

కాలినడకన తిరుమలకు..

ప్రజాశక్తి -పొదలకూరు : మండలంలోని బిరదవోలు పంచాయతీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన 80 మంది భక్తులు గురువారం తిరుమలకు కాలినడకన బయలు దేరారు. ముందుగా పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుంచి పాదయాత్రగా గోవింద నామ స్మరణలతో బయలుదేరారు. రావుల రమణయ్య గౌడ్ సహకారంతో బడుగురమణయ్య ఆధ్వర్యంలో వారంతా బయలుదేరి వెళ్లారు.

రాజీనామా యోచనలో సర్పంచ్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని పాపిరెడ్డిపాళెం పంచాయతీలో వైసిపిలో వర్గవిభేదాలు రచ్చకెక్కాయి. ప్రస్తుత సర్పంచ్ వెంకట సుబ్బయ్య తన ప దవికి రాజీనామా చే సేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం ప్రకటించారు. పాపిరెడ్డిపాళెం పంచాయతీలో వైసిపి నాయకులు, సర్పంచ్ వెంకట సుబ్బయ్య, మరో నాయ కుడు ఈశ్వరయ్య మధ్య గత కొంత కా లంగా విభేదాలు ఉన్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగిన నాటి నుంచి వీరి మధ్య విభేదాలు ఉన్నాయి. వ్యాపారం నిమిత్తం బెంగుళూరులో వుంటున్న సర్పంచ్ వెంకట సుబ్బయ్య పంచాయతీ పెత్తనాన్ని వైసిపి నేత ఈశ్వరయ్యకు కాకుండా టిడిపి సానుభూతిపరుడు మేనాటి రా ధయ్యకు అప్పగించిన నేపథ్యంలో ఈ విభేదాలు ముదిరాయి అని చెబుతున్నారు. ఈ విభేదాలు సమసిపోయేందుకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జరిపిన చర్చలు విఫలమయ్యాయంటున్నారు. టిడిపి నాయకులు సలహాల మేరకు వెంకట సు బ్బయ్య రాజీనామా నిర్ణయం తీసు కొన్నారన్న ప్రచారం జరుగుతుంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో వెంకట సుబ్బ య్య సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించడం చర్చనీయాంశమైంది.

రెండు బైక్‌లు ఢీ-ఒకరు దుర్మరణం

మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఎదురెదురుగా వస్తున్న మోటార్ బైక్‌లు ఢీకొన్న సంఘటనలో గురువారం రాత్రి ఒకరు దుర్మరణం చెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం..నార్త్ కొండయ్య పాలెం పంచాయతీ ధర్మవరం గ్రామానికి చెందిన ఇద్దరు ఎదురు ఎదురుగా బైక్‌లు ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. పెద్దిరెడ్డిపల్లి నుండి వ్యక్తిగత పనులు ముగించుకొని వస్తున్న కాలే వెంకటేశ్వర్లు (30) వేగంగా వస్తుండగా నార్త్ కొండయ్య పాలెం నుంచి పెద్దిరెడ్డిపల్లికి చిందే ప్రతాప్ బైక్‌లు ఢీకొనడంతో కాలే వెంకటేశ్వర్లు అక్కడకక్కడే మతి చెందాడు. చిందే ప్రతాప్ కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనను గమనించిన స్థానికులు హుటా హుటిన 108 వాహనాన్ని రప్పించి క్షతగాత్రున్ని పామూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మతుడు కాలే వెంకటేశ్వర్లుకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటన నార్త్ కొనయపాలెంలోతీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పలుచోట్ల 'జగనన్న సురక్ష'



నెల్లూరులో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కారానికి సంతృప్తి స్థాయిలో పరిష్కారం అందించేందుకు ప్రభుత్వం రూపొందించిన "జగనన్న సురక్ష" పథకం ఎంతో ఉపయోగపడుతొఉదని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. నగర పాలక సంస్థ నగర నియోజకవర్గం పరిధిలోని 54 వ డివిజనులోని బర్మా షెల్ గుంట, భగత్ సింగ్ కాలనీ ప్రాంతాలు, రూరల్ నియోజకవర్గం పరిధిలోని 12, 24, 36, 37 వ డివిజన్లలోని అల్లీపురం, చింతారెడ్డి పాలెం, బారెల్లు వీధి, కనుపర్తి పాడు, కల్లూరుపల్లి, శ్రీలంక కాలనీ, బ్రహ్మానంద పురం, మూలాపేట, పత్తేఖాన్ పేట, ఓల్డ్ మిలిటరీ కాలనీ, రామ్ నగర్ ప్రాంతాల్లో జగనన్న సురక్ష కేంద్రాలను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ పాల్గొని మంజూరు చేసిన టోకన్ల ఆధారంగా లబ్ధిదారులకు వివిధ ధ్రువపత్రాలు అందజేశారు. విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, స్థానిక డివిజనుల కార్పొరేటర్లు, వైఎస్సార్ సిపి నాయకులు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అదనపు కమిషనర్ శర్మద, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, అన్ని విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి- కందుకూరు : మండలంలోని జి మేకపాడులో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ జి బ్రహ్మయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ మాను గుంట మహీధర్‌రెడ్డి హాజరయ్యారు.అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. గ్రామ స్థాయిలో అర్హులందరికీ వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. రైతులకు 100శాతం రాయి తీతో ఉచితంగా కంది, ఇతర చిరు ధాన్యాల సంచులను పంపిణీ చేశారు. ఎంపిపి ఇంటూరి సుశీల, సహాయ వ్యవసాయ సంచాలకులు పి అనసూయ, మండల పరిషత్ అభివధి అధికారి పి విజయశేఖర్ తహశీల్దార్ డి మంజునాథ రెడ్డి ,మండల వ్యవసాయాధికారి వి రాము , మాజీ సర్పంచ్ బి నాగేశ్వరరెడ్డి ఉన్నారు.



కందుకూరులో ...

చౌకబారు విమర్శలు సరికాదు : టిడిపి



గోచిపాతల మోషే

ప్రజాశక్తి-కందుకూరు : జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పడుతున్న కష్టాలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలనే ఏకైక లక్ష్యంతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర చేస్తున్నారని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ లోకేష్ బాబు సెల్ఫీలు దిగడానికి పాదయాత్ర చేస్తున్నారని వ్యంగంగా మాట్లాడటాన్ని మోషే తప్పుపట్టారు. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు ప్రజలకు ముద్దులు పెట్టిన విషయం , తలమీద చేతులు పెట్టి తవిడిన విషయాన్ని శివప్రసాద్ రెడ్డి గమనించాలని మోషే గుర్తుచేశారు. లోకేష్ బాబు ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను తెలుసుకునే క్రమంలో వారి కోరిక మేరకు సెల్ఫీ దిగేందుకు అవకాశం కల్పిస్తే తప్పేమిటని మోషే ప్రశ్నించారు. చౌకబారు విమర్శలు చేయడం సరికాదన్నారు.

అబ్దుల్ కలాంకు నివాళి



కందుకూరు టిడిపి కార్యాలయంలో...

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో గురువారం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి కలాం చిత్ర పటానికి నివాళులు అర్పించారు. కలాం సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు హరీష్, అశ్విని ఉన్నారు.

కందుకూరు : కందుకూరు పట్టణ వైసిపి యువ నాయకులు రహీం ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు, రహీం మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు అబ్దుల్ కలాం అన్నారు, నెల్లూరు జిల్లా ఒక్ బోర్డ్ సభ్యులు సంధాని భాష, నసీర్ మౌల్వి, నయీమ్ భాషా, బాబు, అబ్దుల్ నబీ, శివకష్ణ , సుల్తాన్ భాష పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో...

స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి భారతరత్న స్వర్గీయ డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతి గురువారం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు పట్టణ ముస్లిం పార్టీ అధ్యక్షులు షేక్ సలాం నాయకులు షేక్ ఫిరోజ్, షేక్ మున్నా, షేక్ గౌస్ బాషా, షేక్ మాభాష, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహ కార్యదర్శి చదలవాడ కొం డయ్య ఉన్నారు.



నెల్లూరులోని కొండాయపాలెంలో..

టిడిపికి పూర్వ వైభవం : నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని మాజీ మంత్రి పొంగూరు నారాయణ క్యాంప్ కార్యాలయంలో రెండు రోజు గురువారం నగర నియోజకవర్గ పరిధిలోని టిడిపి బూత్ లెవల్ ఏజెంట్లు, కన్వీనర్లతో నారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఓటరు జాబితాల పరిశీలనలో బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవ హరించాలని సూచించారు. టిడిపి విజయానికి ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేద్దామని తెలిపారు.

'స్పందన' రద్దు

ప్రజాశక్తి-నెల్లూరు :ఈ నెల 29వ తేదీ నుండి 5 రోజుల పాటు రొట్టెల పండుగ జరగనున్న సందర్భంగా ఈ నెల 31వ తేదీన సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో,ఆర్డిఓ కార్యాలయంలో జరుగు " జగనన్నకు చెబుదాం " (స్పందన) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ యం. హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. రొట్టెల పండుగ విధి నిర్వహణలో జిల్లా అధికారులు పాల్గొనుచున్నందున జగనన్నకు చెబుదాం " (స్పందన) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు :స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా గత నెలలో ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ (రెడ్యూస్. రీసైకిల్. రీ యూజ్) కేంద్రాల ద్వారా సేకరించిన దుస్తులను నిరాశ్రయులైన పేదలకు కమిషనర్ వికాస్ మర్మత్ పంపిణీ చేశారు. స్థానిక పాత మున్సిపల్ ఆఫీసు కార్యాలయము నందు గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్, ఇంజనీరింగ్ విభాగం అది .కారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.ఎ.ఆర్.డి.పి.డీ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఈ.ఈ సంజయ్, డి.ఈ సురేష్, ఏ.ఈ లు చాణక్య, మాధవి ఉన్నారు.

పొదలకూరులో సంబరాలు

ప్రజాశక్తి -పొదలకూరు :కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమద్ధి కేంద్రం రైతులకు ఎంతో ఉపయోగకరమని బిజెపి మండల అధ్యక్షుడు ముక్కు అయోధ్య రామయ్య గౌడ్ పేర్కొన్నారు. 25 లక్షల ప్రధానమంత్రి కిసాన్ సమద్ధి కేంద్రాలను ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి అంకితం చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక బిజెపి నాయకులు గురువారం ఎరువుల దుకాణం వద్ద కేక్ కట్ చేసి వ్యాపారులు, రైతులకు పంచిపెట్టారు.జడ వెంకటేశ్వర్లు, పెంచలయ్య, ఏడు కొండలు, మైల పెంచలయ్య, లక్ష్మయ్యనాయుడు ఉన్నారు.

లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు : నెల్లూరు నుంచి ఒంగోలు వైపు వెళుతున్న ట్రాలీ లారీని కష్ణపట్నం పోర్టు నుంచి వస్తున్న పామాయిల్ లోడు లారీ ఢీ కొట్టిన సంఘటన మండలంలోని మోచర్ల దగ్గర జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహారాష్ట్రకు చెందిన లారీ డ్రైవర్ సిద్ధార్థ (45) మృతి చెందినట్లు గుడ్లూరు ఎస్ఐ రాములు తెలిపారు. ముందు పోతున్న ట్రాలీ లారీ మోచర్ల దగ్గరకు రాగానే రోడ్డు పక్కన ఉన్న పెట్రోల్ బంకు దగ్గరకు మలుపు తిప్పగానే వెనక వైపు నుంచి వస్తున్న పామాయిల్ లోడు లారీ వేగంగా ఢీకొట్టడంతో ట్ర్యాలీ లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని 108 అంబులెన్స్ ద్వారా కావలి ఏరియా వైద్యశాల కి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలిస్తుండగా లారీ డ్రైవర్ సిద్ధార్థ దుర్మరణం చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దాతల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి-ఉదయగిరి:పుల్లాయపల్లి పాఠశాలను మండల విద్యాశాఖాధికారులు షేక్ మస్తాన్ వలీ, తోట శ్రీనివాసులు తనిఖీ చేసి రిటైర్డ్ ఉపాధ్యాయులను అభినందించారు.గురువారం మండల పరిధిలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లాయపల్లి పాఠశాలను వారు తనిఖీ చేసి కె.వి రత్నం ఉపాధ్యాయ సహృదయాన్ని అభినందించారు. ముందుగాగ్రీన్ ఛార్ట్ బోర్డ్ బాయ్ విద్యార్థుల సామర్థ్యాలను నైపుణ్యాలను, మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. అనంతరం పుల్లాయపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడైన కె.వి రత్నం సహృదయంతో పుల్లాయిపల్లి బోడబండ విద్యార్థులకు ఐడి కార్డ్స్, ప్రతి విద్యార్థికీ 8 పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, ఫొటోతో కూడిన కీ చైన్,10 మంది విద్యార్థులకు నవోదయ పూర్తిస్థాయి స్టడీ మెటీరియల్ రూ.6వేలు విలువగల వస్తువులను విద్యార్థులకు అందించడం పై అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు షేక్ ఖాదర్ బాషా, ఆదిలక్ష్మి, ప్రశాంతి పాల్గొన్నారు.

స్తంభాలు వేయించండి సారూ..

ప్రజాశక్తి-సీతారామపురం:సీతారామపురంలోని రాజు గారి వీధి, పడమర వీధి విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో కర్రల సహాయంతో విద్యుత్ తీగలను ఏర్పాటు చేసుకుని నివాసాలకు విద్యుత్తును సమకూర్చుకోవడం జరిగింది. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ తీగల కోసం ఏర్పాటు చేసిన కర్రలు విరిగిపడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం పడినా గాలులు వీచినా కర్రలు విరిగి విద్యుత్ తీగలు నేలపై పడుతున్నాయి. ఆ సమయంలో విద్యుత్ తీగల ద్వారా నిప్పురవ్వలు పడుతుండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి సమయంలో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. పంచాయతీ, విద్యుత్ సిబ్బంది సంయుక్తంగా ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇదిగో అదిగో అంటూ మాటలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ, విద్యుత్ సిబ్బంది చొరవ చూపి నూతన స్తంభాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని బ్రాహ్మణపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ ఆనంద్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించిప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.జగనన్న సురక్ష శిబిరంలో 11 రకాల సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ పెద్ద ఓబులేసు, వైసిపి కన్వీనర్ సుబ్బిరెడ్డి, గంగవరపు శ్రీనివాసులు నాయుడు, సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి, సోమల మాధవరెడ్డి, బ్రాహ్మణ పల్లి, బ్రాహ్మణపల్లి ఏపీలిగుంట ఎంపీటీసీలు, మాజీసర్పంచ్ అమరనాథ్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రబాబును సిఎం చేయడమే ధ్యేయం

ప్రజాశక్తి-కోవూరు :రాష్ట్రంలో మహిళలను మహా శక్తిగా తయారు చేయడానికి నియోజకవర్గం లోని తౌలుత గుమ్మళ్ల దిబ్బలో గురువారం కోవూరు టీడీపీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పోలం రెడ్డి దినేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు అధిక ధరలతో ఇక్కట్లకు గురై కొనుగోలు చేసే పరిస్థితి లేదని పోయి ఉన్నారని. సామాన్యుడు స్వేచ్ఛగా కోల్పోయిన పరిస్థితి ఉందన్నారు. ఉచిత నీరు కూడా వైసిపి ప్రభుత్వంలో అందు లేదన్నారు. టీడీపీ అధికారం లోకి రాగానే ఉచిత నీటిని, చంద్రబాబునాయుడు చెప్పిన ప్రకారం, పరిశ్రమలు, నిరుద్యోగ భృతి, మహిళల కు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, టీడీపీ ప్రభుత్వం రాగానే 25లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు స్నేహలత, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ, నాటక రాణి వెంకట్, బాల రవి, పాటూరు ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి శుక్ర, శనివారాల్లో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎస్ఎస్ఆర్ కాలనీ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి అందరూ హాజరై జయప్రదం చేయాలని వైసిపి నాయకులు కోరారు.గురువారం ఆత్మకూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని సచివాలయం పరిధిలోని 17, 19, 20 వార్డుల పరిధిలో శుక్ర, శనివారాల్లో సాయంత్రం 4 గంటల నుంచి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, కో ఆర్డినేటర్లు, కౌన్సిలర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సేహాద్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, నాగులపాటి ప్రతాప్ రెడ్డి,కొండా సుధాకర్, నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, నందవరం ప్రతాప్, ప్రసాద్, తోడేటి మణి పాల్గొన్నారు.

ఆటో బోల్తా-వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు:జాతీయ రహదారిపై ఉన్న గుంతను తప్పించబోయి ఆటో తిరగబడి వ్యక్తికి గాయాలయ్యాయి.ఈ సంఘటన మండలంలోని కోల్డ్ స్టోరేజ్ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. భోగ్యం బాలకోటయ్య మండలంలోని కోల్డ్ స్టోరేజ్ సమీపంలో జాతీయ రహదారిపై గుంత ఉండడంతో దానిని తప్పించబోయి అదుపుతప్పి ఆటో పడింది. దాంతో ఆటో నడుపుతున్న భోగ్యం బాలకోటయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వ్యక్తిని హుటాహుటిన సంఘటన స్థలానికి స్థానికులు చేరుకొని పామూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం బాలయ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు స్థానికులు చెప్పుకుంటున్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:మండలంలోని బోయిలచిరివెళ్ల గ్రామంలో హనుమాన్ భక్త పెంచలస్వామి ఆలయ ఉత్సవాలు ఉద్దేశంలో ప్రారంభం జరిగింది. ఈ ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న పెంచల స్వామి, సాయిబాబా, ఆంజనేయస్వామి, రామ లక్ష్మణుల ఆలయం , వెంకయ్య స్వామి. ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదానం వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ప్రోత్సహించాలని స్థానికంగా ఉన్న పాఠశాల విద్యార్థులను ప్రోత్సాహకాలు అందజేసి అభివృద్ధి చేయతారని గ్రామంలోని 65 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 1500 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఉపాధ్యాయులకు గౌరవ పురస్కారాలు అందజేయడం జరిగింది . వారికి నగదు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో భాస్కర్ నాయుడు, పెంచలసామయ్యలు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, కొల్లా ఆదిశేషయ్య పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, రావిళ్ళ ఆదిశేషయ్య, సుధీంద్ర నాయుడు తుమాటి తిరుపతి, సుబ్బారెడ్డి , శ్రీరాములు పాల్గొన్నారు.



ఆర్థిక లావాదేవీల పై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:సమావేశాల ద్వారా చర్చించుకోవడంతో ఆర్థిక క్రమశిక్షణ , ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకుని జీవనోపాధులు ఏర్పాటు చేసుకుంటారని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఆర్థిక నిర్వహణ విధానం పై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్థిక లావాదేవీలు మెరుగుపడేలా విధంగా పని చేయాలని వారికి సూచించారు. ఏపీఎం వెంకమ్మ మాట్లాడుతూ సమావేశాలలో మన ఆర్థిక లావాదేవీలు సమావేశంలోనే చర్చించుకోవాలని అప్పుడు మన సంఘాలు సంఘ బంధాలు పటిష్టంగా ఉంటాయని ఆమె అన్నారు

ముగిసిన 'జగనన్న సురక్ష'


ఆత్మకూరులో


వరికుంటపాడులో



వరికుంటపాడులో

ప్రజాశక్తి-వరికుంటపాడు: స్థానిక సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. స్థానిక సర్పంచ్ కొండే పోగు దిలీప్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం మొదలైంది. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి అధికారులు, ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో అర్హులైన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీఓ విజయ భాస్కరరావు, మండల వైసీపీ కన్వీనర్ ఆంద్రా బాల గురువారెడ్డి, జెడ్‌పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర, వైస్ ఎంపీపీ దేవర బోయిన మధు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించాలని దృఢ సంకల్పంతో పాలన సాగిస్తున్నారని కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని వెన్నవాడ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్ని సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో సిఎం జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలియజేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన 11 రకాలైన సర్టిఫికెట్లను ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఓ కిషోర్, పిఆర్ఎ ఖాదర్ మస్తాన్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్వయం సహాయక గ్రూపుల సభ్యులు, సచివాలయ కన్వీనర్లు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని రేవూరులోచివరి రోజు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ ప్రదీప్ కుమార్ నిర్వహించారు.మండలవ్యాప్తంగా గ్రామాల్లో సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో 16వేల అర్హులైన లబ్ధిదారులకు అందించమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూదన రావు, స్థానిక సర్పంచి ఆత్మకూరు బుజ్జమ్మ, ఉప సర్పంచ్ నాగార్జున రెడ్డి, సచివాలయాల కన్వీనర్ అక్కల్ రెడ్డి అంకిరెడ్డి, రామకష్టారెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: స్థానిక బిట్ -3 సచివాలయంలో జగనన్న సురక్ష చివరి రోజు కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పాల్గొని మాట్లాడుతూ దేశం లోనే ఎవరూ చేయని విధంగా అద్భుతమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగనన్నను రాష్ట్రంలో ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు అభిమానిస్తున్న విషయాన్ని అందరికీ తెలిసిన విషయమే నన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ సామ్రాజ్యం, మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి, ఎంపిటిసి పెద్దమస్తానీ, డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్, ఎంపిడిఓ మల్లికార్జున, ఇఒపిఆర్‌డి నరసయ్య, గ్రామ పంచాయతీ కార్య దర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



రైతుల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-కొడవలూరు :నీటిపారుదల ప్రాజెక్ట్‌లకు పెద్ద పీట వేసింది కీర్తిశేషులు మాజీ సిఎం రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లేనని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని చంద్రశేఖర పురంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాగానే తొలి సంతకం ఉచిత విద్యుత్ పై చేసి రైతు బాంధవుడిగా నిలిచారని గుర్తు చేశారు. సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, ఎంపీపీ జి జ్యోతి, ఎంపీటీసీ పేరం అరుణ కుమారి, సర్పంచ్ చౌటూరి లక్ష్మయ్య, నాయకులు బెల్లం వెంకయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య రథాన్ని ఉపయోగించుకోండి

ప్రజాశక్తి-కలిగిరి :సంజీవని ఆరోగ్య రథం సేవలు నియోజకవర్గం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.మండలంలోని కుడుములు దిన్నెపాడు, రామాలయం వద్దకు వచ్చి అనారోగ్య సమస్యలున్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచిత ంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దబ్బగుంట మాలకొం డయ్య (బుజ్జయ్య), కోట మహేశ్వరరావు, మన్నం వెంకటనరసయ్య, మార్తల చినమాల కొండయ్య, ఓరుగంటి నరసిం హారెడ్డి, మబ్బు వెంగయ్య, తోగుల కొండారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పశువైద్యశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు:స్థానిక పశువైద్యశాలను కావలి డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ కె రమేష్ నాయక్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన వైద్యశాలలో పశువులకు అందుతున్న వైద్య సేవలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం మొదలైన నేపథ్యంలో పశువులలో సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అట్టడుగు స్థాయిలో ఉన్న పశు రైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాల న్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని టీకాలు పంపిణీ చేశామన్నారు.బసిల్లా వ్యాక్సినేషన్ గూర్చి సమీక్షించారు..పశుసంవర్ధక శాఖ తరపున పశు పోషకులందరికీ ఎటువంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి గురు జయంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నేతకు పరామర్శ

ప్రజాశక్తి-జలదంకి:మండలంలోని రామవరప్పాడు పంచాయతీ వైసీపీ సీనియర్ నేత జాజుల పెద్దబ్బయ్యని జలదంకి మండలం వైసీపీ కన్వీనర్ చేవూరు జనార్ధన్ రెడ్డి పరామర్శించారు. ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి దగ్గరే విశ్రాంతి తీసుకుంటున్న పెద్దబ్బయ్యను గురువారం జనార్దన్ రెడ్డి రామవరప్పాడు గ్రామానికి వెళ్లి పెద్దబ్బయ్యని పలకరించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

ఓటర్ల సర్వేలో సహకరించని ఎన్నికల అధికారులు

ప్రజాశక్తి-కావలి

ఓటర్ల సర్వేలో ఎన్నికల అధికారులు సహకరించలేదని టీడీపీ కావలి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు తెలిపారు. ఈ నెల 13 నుంచి ఆగస్టు 13వ తేదీ వరకు ఓటర్ల లిస్టులు సవరించే కార్యక్రమంలో పాల్గొనాలని, ఆర్.డి.ఓ. వి.కె. శీనా నాయక్ రాజకీయపార్టీల నాయకులను పిలిపించి మీటింగ్ పెట్టారు. అందుకు ప్రతి పార్టీ నుంచి ఒక బూత్ లెవెల్ ఏజెంట్‌లు పాల్గొనాలని చెప్పారు. సంబంధిత బూత్ లెవెల్ అధికారులు మాత్రం రాజకీయ పార్టీల సర్వే కు సహకరించడం లేదని మాలేపాటి సుబ్బా నాయుడు ఆరోపించారు. గురువారం


మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బా నాయుడు

స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి పట్టణంలో ఒక్కో డోర్ నెంబరులో 300మంది ఓటర్లు కూడా ఉన్నారని, వాటిని పరిశీలించాలంటే, సంబంధిత బూత్ లెవెల్ అధికారులు ఇతర పార్టీల నాయకులకు సహకరిచడం లేదన్నారు. అదేమంటే మాకు ఇదొక్కటే పని కాదు. మాకు తీరినప్పుడే వస్తామని జవాబిస్తు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికార పార్టీల నాయకులు, వాలంటీర్లుతో బూత్ లెవెల్ అధికారులు తిరిగి ఓట్లు చేర్పిస్తున్నారని ఆరోపిం చారు.ఇప్పటికే కావలి నియోజకవర్గంలో 20,000లు దొంగ ఓట్లు చేరి ఉన్నాయని, వాటిని తొలగిం చాలని అనుకుంటే, అందుకు బి.ఎల్.ఒ.లు కలిసిరావడం లేదన్నారు. ఈ విష యమై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసా మని హెచ్చరించారు. నియోజకవర్గంలో అనుమతి లేకుండా రోజుకు 300 ట్రిప్పులు గ్రావెల్ అక్రమంగా, అధికార పార్టీ నేతలు తోలుతుంటే ఆపలేని అధికారులు, టీడీపీకి చెందిన ఒక దళితుడు తన సొంత పనికి, తన పొలంలో గ్రావెల్ ఎత్తుతుంటే అతని ట్రాక్టర్ ను దగదర్తి పోలీసులు సీజ్ చేసి గత 4రోజులుగా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన ట్రక్‌లను సాయంత్రం పట్టుకుని, తెల్లారక ముందే వదిలేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ఆందోళన చెప్పడతామని హెచ్చరించారు.సమావేశంలో టీడీపీ నాయకులు పొట్లూరు శ్రీనివాసులు, గుత్తికొండ కిషోర్ బాబు, ఆత్మకూరు నాగరాజు, ఆవుల రామకష్ణ, బొట్లగుంట శ్రీహ రి నాయుడు, షేక్. మస్తాన్, పులి సుధాకర్, వెంకట రమణయ్యలు పాల్గొన్నారు.

ఆర్థిక నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-జలదంకి:మండల సంఘ బంధం సమాఖ్యలకు ఆర్థిక నిర్వాహణ పై శిక్షణ కార్యక్రమం గురువారం జలదంకి సంఘ బంధం కార్యాలయంలో రెండో రోజు కొనసాగింది. ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్ ఆర్థిక నిర్వహణపై శిక్షణిచ్చారు. గ్రూపులోని సభ్యులు సంపాదనను పెంపొందించుకోవడం ఎలా? సంపాదించిన ధనాన్ని పొదుపు చేయడం ఎలా? నిర్వాహణ ఎలా? అనే విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎపిఎం శ్రీధర్ రావు, వెలుగు సీసీలు ప్రసాద్, ఎ.పద్మ, శ్రీలత, జె.పద్మావతి, విఒఎలు, విఒ ప్రెసిడెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

డిబిఎస్‌లో అబ్దుల్ కలాం వర్ధంతి

ప్రజాశక్తి-కావలి:నేటి విద్యార్థులకు కీర్తిశేషులు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మార్గదర్శకుడని డి.బి.ఎస్ ఇంజినీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుధీర్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో గురువారం జరిగిన వర్ధంతి సభలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి:బలిజ, కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ముసునూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు రూ.10వేలు విలువ చేసే ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు తోట వెంకట శేషయ్య మాట్లాడుతూ10వ తరగతి చదివే విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివి 80శాతం పైగా మార్కులు సాధించాలని పిలుపు నిచ్చారు.80శాతం పైబడి మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.2వేలు,90శాతం పైబడి మార్కులు సాధించిన వారిలో మొదటి బహుమతి కింద రూ.5వేలు,. రెండవ బహుమతి కింద రూ.4వేలు, మూడవ బహుమతి కింద రూ.3వేలు వంతున ప్రతిభా పురస్కారాలను అందజేస్తామని తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు వినియోగించు కోవాలని కోరారు.ఈ బహుమతులు అందజేసిన తమ సంఘ కమిటీ సభ్యుడు కొండవీటి వెంకటనరసయ్యకి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు నున్నా సచ్చితా నందం, అళహరి నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసులు, గుంటుపల్లి కష్ణయ్య, కొండవీటి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు వస్తువులు అందజేత

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని ఎపి పౌర సరఫరాల సంస్థ కోవూరు మండల స్టాక్ పాయింట్‌ను సిఎస్ డిటి బాలకోటమ్మ బుధవారం జనరల్ తనిఖీలు చేశారు. గోడౌన్‌లోని సరుకులను నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కోవూరు, కొడవలూరు, విడవలూరు మొత్తం 150 మంది రేషన్ డీలర్లకు గాను ఇప్పటికే వందమందికి పైగా సరుకులు సరఫరా చేశారు. మిగిలిన డీలర్లకు గాని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు నుంచి ప్రతి మండలానికి కందిపప్పు, గోధుమపిండి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు రాగి పిండి, బెల్లం సరఫరా చేయడం జరిగిందని తెలియజేశారు. ఎక్కడ గాని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా ప్రతి రేషన్ డీలర్‌కు సరుకులు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఆమెతోపాటు గోడౌన్ డిటి విజయలక్ష్మి, డీలర్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ జివి కష్ణారెడ్డి, డీలర్ దోనిపర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట:సహృదయ ఫౌండేషన్‌చే ముంగమూరు ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదరణ కేంద్రంలోని బాధితులకు అవసరమైన నిత్యావసర వస్తువులు, పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోవూరుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సీమా పాల్గొని ఆదరణ కేంద్రం వ్యవస్థాపకులు డాక్టర్ కె సింహాద్రికి అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సహదయ ఫౌండేషన్ నిర్వాహకురాలు తాడివాక బిందు అమెరికాలో ఉండి ఇక్కడి బాధితులకు సాయం చేయడం విశేషమని, బిందు సేవలకు వారధిగా శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ పొన్నగంటి మాధవి వారధిగా ఉంటూ సేవలు అందించడం విశేషం. ఇలాంటి బాధితులకు అండగా నిలవడం అభినందనీయమన్నారు.కార్యక్రమం లో శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి కమల్ కుమార్, కావలి ప్రాంతంలో వివిధ సేవా సంస్థల సౌజన్యంతో చేపట్టిన సేవలను వివరించారు. తమ సంస్థకు అనుసంధానంగా పలుప్రాంతాల సేవా సంస్థలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు.ఈ క్రమంలో అమెరికాలోని బిందు తాడివాక సహదయ ఫౌండేషన్ అందించిన సౌజన్యంతో ఈ కార్యక్ర మం చేపట్టినట్లు తెలిపారు.

మణిపూర్ ఘటనకు కారకులైన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :మణిపూర్‌లో ఇద్దరు మహిళలపై సామూహిక అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించిన వారిని వెంటనే శిక్షించాలని గురువారం పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద రాష్ట్రీయ ఆదివాసి ఎక్తా పరిషత్, ఎస్టీ సంఘాల ఐక్యవేదిక స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ నుండి ఆర్‌డిఓ కార్యాల యం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డిఓ కరుణ కుమారికి వినతి పత్రం అందజేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-కలిగిరి :పూసల సంఘం సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ కషి చేస్తుందని మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు.యువగళం పాదయాత్రలో పూసల సంఘం సమస్యలను నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. వారి సమస్యలను విన్న ఆయన అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దష్టి పెడతామని హామీ ఇచ్చారన్నారు. పూసల సంఘం సమస్యలను లోకేష్ దష్టికి తీసుకెళ్ళి సహకరించిన బొల్లినేని వెంకట రామారావును పూసల సంఘం నాయ కులు సన్మానించారు.

సూచిక బోర్డు ఏర్పాటు

ప్రజాశక్తి-సంగం

పెన్నానదిలోకి ఎవరు దిగకుండా సూచిక బోర్డులను ఇరిగేషన్ ఎఇ కష్ణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నుంచి రొట్టెల పండుగ సందర్భంగా యాత్రికులు అధికంగా వస్తారని ఆనకట్టలో లోతైన గుర్తుతెలియని వారు దిగితే ప్రమాదాలు చోటు చేసుకుం టాయన్నారు. దీంతో సూచిక బోర్డు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.



తహశీల్దార్‌ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్నెల్ల క్రితం జాయింట్ కలెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు నేషనల్ హైవే నెల్లూరు-ముంబై రహదారి నిర్మాణంలో వాసిలి నరసాపురం, వెంకట్రా వుపల్లి, రైతులు భూములు కోల్పోయిన విషయంలో ఆత్మకూరు సర్వేయర్ ద్వారా సర్వే జరిపిం చారు. సర్వే రిపోర్టును నేషనల్ హైవే అధి.కారులకు అందిస్తామని రెవెన్యూ అధి.కారులు గతంలో రైతు సంఘ నాయకులకు చెప్పారు. ఈ సర్వే నివేదికను రైతులకు, నేషనల్ హైవే అథారిటీకి ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చారు. రైతు సంఘం నాయకులు వాసిలి నర సాపురం గ్రామాల రైతులతో కలిసి గురు వారం ఆత్మకూరు తహశీ ల్దారుకు అందజేసి సర్వే రిపోర్టును మ్యా పును ఇవ్వమని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీపతి, కృష్ణమోహన్, కృష్ణ ప్రసాద్,వెంకట్ రెడ్డి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి:మిరియాల నారాయణ మతుని కుటుంబానికి నియోజకవర్గం టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం మండలంలోని కష్ణంపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త నారాయణ అనారోగ్యంతో మతి చెందడంతో కాకర్ల ట్రస్ట్ అధినేత తన ప్రతినిధులుచే రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన కుటుంబ పరిస్థితిని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోపవరం చిన్న రమణారెడ్డి ట్రస్ట్ అధినేత దష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆయన వెంటనే మతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో చింగన బోయిన సుబ్బరాయుడు కల్లూరు సుబ్బారెడ్డి ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట :స్థానిక జెడ్‌పి హైస్కూల్లో ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎంవిఎస్ ఎస్. శ్రీధర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్ర మంలో హై స్కూల్‌లోని ఆంగ్ల ఉపాధ్యాయులు తాటికొండ దొరబాబు సొంత నిధులతో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ మేరకు ఆంగ్ల ఉపాధ్యాయుడు దొరబాబు మాట్లాడుతూ చదువు విలువ తెలిపేం దుకు ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహించేందుకు తన తండ్రి కీర్తిశేషులు తాటికొండ హజరతయ్యా జ్ఞాపకార్థంగా బహుమతులను అందజే స్తున్నట్లు తెలిపారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం:మండలం కాగుల్ పాడు గ్రామంలోని ఎంపీపీ గిరిజన పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో భోజన ప్లేట్లు, పలకలు, నోట్ బుక్స్, పెన్సిల్స్, పెన్నాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దిలీప్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థవారు మండలంలోని కాకుండా ఇతర మండలాల్లో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో కావాల్సిన విద్యాసామగ్రి పంపిణీ చేయడం సంతోషకరంగా ఉంద న్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి: నియోజకవర్గ అభివద్ధి పనులపై అధికారులతో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారం బ్రాహ్మణపల్లి లోని తన స్వగృహంలో వివిధ శాఖల అధికారులతో నియోజకవర్గంలో చేపట్టే అభివద్ధి పనులపై సమీక్షించారు. నందవరం నుంచి ఉదయగిరి డబల్ రోడ్డు నిర్మాణం గ్రామంలో వివిధ లింకు రోడ్లు బండగానిపల్లి ఘాట్ రోడ్ నిర్మాణం చేపట్టే తదితర అభివృద్ధి పనులను చేపట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్ని శాఖల అధికారులను కోరారు. కార్యక్రమంలో కావలి ఆర్ అండ్‌బి ఈఈ రామకష్ణ ప్రసాద్, ఆర్‌అండ్‌బి డిఇ చక్రధర్ రావు, ఆర్‌అండ్‌బి జెఇ ఉదయగిరి అనిల్ రెడ్డి, మస్తాన్‌రావు,కష్ణారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.